ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.05.2024 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ నియోజక వర్గాల్లో రేపు జరిగే 6వ విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పుర్తయ్యాయి.
2. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు భజన చేస్తోందని బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు.
3. దేశ వ్యాప్తంగా 2024-25 సంవత్సరం రబీ సీజన్ గోధుమల సేకరణ సజావుగా సాగుతోందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు , ఆహారం, ప్రజా పంపిణీ శాఖ తెలిపింది.
4. AI క్రిష్, AI భూమి అనే ఇద్దరు కృత్రిమ మేధా యాంకర్‌లను ప్రవేశపెట్టే దేశంలోనే మొట్ట మొదటి ప్రభుత్వ TV ఛానెల్‌గా డిడి కిసాన్ అవతరిస్తోంది.

## SIXTH PHASE CAMPAIGNING

దేశంలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ నియోజక వర్గాల్లో రేపు జరిగే 6వ విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పుర్తయ్యాయి. బీహార్ లో 8 స్థానాల్లో, హర్యాణాలోని మొత్తం 10 స్థానాల్లో, జమ్ము కశ్మీర్ లో ఒక చోట, ఝార్ఖండ్ లో 4 స్థానాల్లో, ఢిల్లీలోని మొత్తం 7 స్థానాల్లో, ఒడిస్సాలో 6, ఉత్తర్ ప్రదేశ్ లో 14, పశ్చిమ బెంగాల్లో 8 లోక్ సభ నియోజకవర్గాలో రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. కాగా, ఈ దశకు బీజేపీ నుంచి పోటీలో ఉన్న ప్రముఖ నేతలు ధర్మేంద్ర ప్రధాన్, మేనకా గాంధీ, మనోహర్ లాల్ ఖట్టర్, సంబిత్ పాత్ర, బన్సూరి స్వరాజ్, మనోజ్ తివారీ పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి దీపేందర్ సింగ్ హుడా , కుమారి సెల్జా , రాజ్ బబ్బర్ , సమాజ్ వాదీ పార్టీ నుంచి కన్హయ్య

కుమార్, ధర్మేంద్ర యాదవ్ , పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ బరిలో ఉన్నారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటింగ్ సజావుగా జరిగేలా ఎన్నికల సంఘం విస్తృతం గా ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేశారు. వృద్ధులు, వికలాంగులతో సహా ప్రతి ఓటరు తమ ఓటును సులభంగా వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

**NSD**

## PUNJAB PM

కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు భజన చేస్తోందని బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లా దీనానగర్‌లో ఈరోజు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ... జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 అధికరణను తిరిగి పునరుద్ధరించడం, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ ఎజెండా గా ఉందని, ఇండి బ్లాక్ దేశ భద్రతకు పెద్ద ముప్పు అని ఆరోపించారు. ఈరోజు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు పంజాబ్‌లో పరస్పరం విమర్శించుకున్నాయని, తాము ఢిల్లీలో మాత్రం స్నేహితులమని అంటూ దేశ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని నరేంద్రమోదీ విమర్శించారు. రెండు పార్టీలు ఒకటేనని ప్రజలకు తెలుసని ఆయన అన్నారు.

NSD

## JHARKHAND-AMIT SHAH-RALLY

జార్ఖండ్‌లో, జెఎంఎం పార్టీ వ్యవస్థాపకులు శిబు సోరెన్ కోడలు సీతా సోరెన్‌ను తమ పార్టీ గౌరవించి న్యాయం చేస్తుందని కేంద్ర హోం మంత్రి , సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా ఈరోజు అన్నారు. జేఎంఎం నేత, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సీతా సోరెన్‌కు న్యాయం చేయలేదని అమిత్ షా ఆరోపించారు. దుమ్కా లోక్‌సభ స్థానంలో దివంగత దుర్గా సోరెన్ భార్య సీతా సోరెన్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టామని అన్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్ పార్టీ అవినీతి చేయడంలో ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయని అమిత్ షా ఆరోపించారు. జమ్తారాలో ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ... రాష్ట్రంలో గిరిజనులు , సంతాల్ తెగ అభివృద్ధికి బీజేపీ కృషి చేసిందన్నారు. బీజేపీ పాలనలో రాజ్యాంగంలోని 8వ అధికరణలో

సంతాలీ భాషను చేర్చా  మని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని గిరిడి   ,  బుధా పహాడ్ వంటి వివిధ ప్రాంతాల నుంచి నక్సలిజాన్ని తరిమికొట్టా మని అన్నారు. రాష్ట్రంలో పశువుల అక్రమ రవాణా పెరిగిపోతోందని ఆరోపిస్తూ.. జార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే చట్టం తెస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.

NSD

**PUNJAB - SACHIN PILOT**

అఖిల భారత  కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఈరోజు పంజాబ్‌లోని శ్రీ ఆనంద్‌పూర్ సాహిబ్  లోక్ సభ  నియోజకవర్గంలో  తమ  పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. నూర్‌పూర్ బే   దిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ... కేంద్రంలోని బీజేపీ  ప్రభుత్వం  రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని  , పారిశ్రామికవేత్తలను ధనవంతులుగా చేసి సామాన్యులను పేదలుగా మార్చిందని విమర్శిం చారు. కేంద్రంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికన రైతులకు  కనీస మద్దతు ధర  ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సచిన్ పైలట్ పంజాబ్ ప్రభుత్వంపై కూడా వి మర్శలు చేశారు. ఆప్ ప్రభుత్వం  ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని , ఇప్పుడు ప్రజలు వారికి గుణపాఠం చెబుతారని సచిన్ పైలట్ అన్నారు.

NSD

**AJIT DOVAL**

భారతదేశం చాలా వేగంగా మారుతోందని  , రాబోయే పదేళ్లలో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దో      వాల్  అన్నారు. ఇది భారతదేశానికి ఒక పెద్ద విజయం అని   , ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని  తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద శ్రామికశక్తి కూడా భారత్   లో ఉందని ఆయన అన్నారు.  కొత్త ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సరిహద్దు భద్రతా దళం  BSF కు చెందిన

21వ ఇన్వెస్టిచర్ కార్యక్రమం రుస్తుమ్ జీ స్మారక ఉపన్యాసం కార్యక్రమంలో జాతీయ భద్రతా సలహాదారు ప్రసంగించారు.

NSD

## REV SAMAGAM ART FESTIVAL

వికసిత్ భారత్‌గా మారే దిశగా భారతదేశం చేసే ప్రస్థానంలో కళలు, సంస్కృతి ఒక ముఖ్యమైన అంశంగా ఉన్నాయని కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అన్నారు. నిన్న కొత్త ఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో సమాగం ఆర్ట్ ఫెస్ట్ అనే నాలుగు రోజుల కళోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... సమాజంలో కళల పాత్ర, దాని ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు . కళలు, సాంస్కృతిక రంగంలో స్టార్టప్‌ల అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సమాగం ఆర్ట్ ఫెస్ట్ 2024లో ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు , చలన చిత్ర ప్రదర్శనలు , వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు. ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా 46 మంది వర్ధమాన కళాకారులు, సీనియర్ కళాకారులు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవం సోమవారం ముగుస్తుంది.

NSD

## CENTRE WHEAT

దేశ వ్యాప్తంగా 2024-25 రబీ మార్కెటింగ్ సీజన్ గోధుమల సేకరణ సజావుగా సాగుతోంది. సెంట్రల్ పూల్‌లో ఈ సంవత్సరం ఇప్పటివరకు 262 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమల సేకరణ జరిగింది. ఈ సేకరణ గత సంవత్సరం మొత్తం 262.02 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణను అధిగమించిందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ తెలిపింది. రబీ మార్కెటింగ్ సీజన్‌లో మొత్తం 22.31 లక్షల మంది రైతులకు 59 వేల 715 కోట్ల రూపాయల మేర కనీస మద్దతు ధరతో ప్రయోజనం చేకూరిందని తెలిపింది. ప్రధానంగా ఐదు రాష్ట్రాలు - పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లు గోధుమ సేకరణలో సహకరించాయి. బియ్యం సేకరణ కూడా సజావుగా సాగుతోంది. 489.15 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యానికి సమానమైన 728 లక్షల మెట్రిక్ టన్నుల వరిని ఇప్పటివరకు 98.26 లక్షల మంది రైతుల

నుండి నేరుగా సేకరించారు , మొత్తం MSP అవుట్‌ఫ్లో ఒక లక్షా 60 వేల కోట్ల రూపాయలు గా ఉంది.

NSD

**DD KISAN AI ANCHORS**

AI క్రిష్, AI భూమి అనే ఇద్దరు కృత్రిమ మేధా యాంకర్‌లను ప్రవేశపెట్టే దేశంలోనే మొట్ట మొదటి ప్రభుత్వ TV ఛానెల్‌గా డిడి కిసాన్ అవతరిస్తోంది. ఈనెల 26న దేశంలోని రైతుల కు కొత్త రూపం, కొత్త శైలితో DD కిసాన్ రాబోతోందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది, ఈ ఛానెల్ ప్రసారాలు కొత్త రూపంలో ఉండనున్నాయని తెలిపింది. కృత్రిమ మేధా AI యాంకర్లు యాభై భాషల్లో మాట్లాడగలరని , 365 రోజులు అలసిపోకుండా 24 గంటలు వార్తలను చదవగలరని పేర్కొంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని వీక్షకులు ఈ యాంకర్లను చూడవచ్చు. ఈ కృత్రి మేధా యాంకర్‌లు దేశంలోని వ్యవసాయ పరిశోధనలు , ప్రపంచ స్థాయిలో వ్యవసాయ అంశాలు, కృషి మండిలలో ధోరణలు, వాతావరణంలో మార్పులు, ప్రభుత్వ పథకాల గురించి అవసరమైన సమాచారాన్ని అందిస్తారు.

NSD

**REV. IMD- WEATHER FORECAST**

పంజాబ్, హర్యానా, రాజస్థాన్ , గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రాబోయే ఐదు రోజుల పాటు తీవ్రమైన వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. IMD సీనియర్ శాస్త్రవేత్త ఆర్‌కె జెనామణి ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ ... ఈ రాష్ట్రాలలో తుఫాను సూచనలు లేనందున , ఆ ప్రాంత ప్రజలకు తీవ్రమైన వేడి గాలుల ప్రభావం ఉంటుందని తెలిపారు . ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెల్సియస్ నుండి 48 డిగ్రీల సెల్సియస్ మధ్య కొనసాగుతుందన్నారు. దీని దృష్ట్యా , ఏజెన్సీ ప్రాంతాలకు రెడ్ , ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసినట్లు చెప్పారు.

NSD

**WUHAN ATTACKER**

సెంట్రల్ చైనాలోని హుబీ ప్రావిన్స్‌లో జరిగిన కత్తి దాడిలో ఎనిమిది మంది మృతి చెందగా ,
మరొకరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. జియోగన్ నగరంలోని జియావో టౌన్‌షిప్‌లో
నిన్న ఉదయం 53 ఏళ్ల లూ అనే వ్యక్తి ఎనిమిది మందిని దారుణంగా పొడిచి చంపి, మరొకరిని
గాయపరిచాడని జిన్హువా వార్తా సంస్థ తెలియజేసింది. హంతకుడు మానసిక అనారోగ్యంతో
బాధపడుతున్నాడని తెలిపింది. గాయపడిన వ్యక్తికి ప్రాణహాని లేదు. పోలీసులు నిందితుడిని
అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

NSD

**LOK SABHA 6TH PHASE**

The stage is all set for the sixth phase of the Lok Sabha polls in 58 Parliamentary Constituencies tomorrow. In this phase, eight Lok Sabha seats in Bihar, all ten seats in Haryana, four seats in Jharkhand, all seven seats in Delhi, six in Odisha, 14 seats in Uttar Pradesh, eight seats in West Bengal and one Parliamentary Constituency in Jammu and Kashmir will go to polls. Voting will begin at 7 AM. Prominent leaders in the fray for this phase from the BJP are Dharmendra Pradhan, Maneka Gandhi, Manohar Lal Khattar, Sambit Patra, Bansuri Swaraj and Manoj Tiwari. From the Congress ,Deepender Singh Hooda, Kumari Selja, Raj Babbar and Kanhaiya Kumar from Samajwadi Party Dharmendra Yadav and PDP chief Mehbooba Mufti. Elaborate arrangements have been made by the Election Commission to ensure smooth and hassle free voting in these areas. Basic facilities will be in place to ensure that every voter, including elderly and persons with disabilities, can cast their vote with ease. State Chief Electoral Officers, District Election Officers and State machineries have been advised to take adequate measures to manage hot weather conditions. Security has also been beefed up in the polling areas to avoid any untoward incident and ensure free and fair polls.

**ANKIT:: MADHVI SSP-I 24.05.2024**

**PUNJAB PM**

Senior BJP leader and Prime Minister Narendra Modi has accused the congress party of speaking the language of Pakistan. Addressing an election rally in Dinanagar of Gurdaspur district of Punjab today he said that the I.N.D.I.A. block is a big threat to the security of the country

because the agenda of the congress party is to re-impose Article 370 in Jammu and Kashmir and encourage terrorism there. Mr. Modi said that today Congress and Aam Aadmi Party are trying to throw dust in the eyes of the people of the country as they are abusing each other in Punjab, while in Delhi, they are friends. People have come to realize that the shutter of both shops is the same.

**SHISHU SHARMA SHANTAL/JALANDHAR/MAIL/1741 HRS**

**ANKIT:: MADHVI SSP-I 24.05.2024**

**JHARKHAND-AMIT SHAH-RALLY**

In Jharkhand, Union Home Minister and Senior BJP leader Amit Shah today said that his party will honour and give justice to Sita Soren, daughter-in-law of JMM patriarch Shibu Soren. Mr. Shah alleged that Sita Soren was denied justice by JMM leader and former Chief Minister Hemant Soren. Sita Soren, widow of Durga Soren has been fielded by the BJP from Dumka Lok Sabha seat.

Addressing an election rally in Jamtara, Shah, criticised Jharkhand Mukti Morcha and Congress alliance and alleged that both parties are competing with each other in doing corruption. He said, BJP has worked toward development of the tribal community and Santhals in the state. He said Santhali language has been included in the 8th schedule of the constitution under BJP rule. He also said that naxalism was flushed out from different areas of the state like Giridih and Budha Pahad under Narendra Modi-led BJP government at Centre. Alleging that cattle smuggling is on rise in the state, he assured that if BJP government comes to power in Jharkhand, legislation will be brought in which will completely stop cow smuggling.

He said, 11 lakh, 65 thousand beneficiaries in the state have been given Ayushman Card, 4 lakh, 60 thousand have received gas connections under Ujjwala Yojana; besides, 3 lakh 30 thousand households have been connected with Har Ghar Nal Se Jal Yojana. He said the budget allocated to tribal welfare department has been increased manifold to one lakh 25 thousand in 10 years under the leadership of Prime Minister Narendra Modi.

**KUNAL V. SHINDE/AGARTALA/MAIL/1642 HRS**

**ANKIT:: KAVITA SSP-I 24.05.2024**

**PUNJAB - SACHIN PILOT**

All India Congress Party General Secretary Sachin Pilot campaigned for the party candidate in the Sri Anandpur Sahib Constituency of Punjab

today. Addressing an election rally at Nurpur Bedi, he criticized the central government, stating that the BJP at the center has weakened the constitutional institutions and has made the common man poorer by enriching industrialists. He emphasized that upon the formation of the Congress and coalition government, MSP will be given to farmers on a priority basis. Sachin Pilot also attacked the Punjab government and said that the promises made by this government to the people have not been fulfilled and now people will teach them a lesson. He said that he is campaigning in the state and it is good to see that people are in favour of the Congress party.

**<>SHISHU SHARMA SHANTAL/ JALANDHAR/MAIL/1531**

**ANKIT SSP I 24.05.2024**

**CENTRE WHEAT**

Procurement of wheat during Rabi Marketing Season 2024-25 is going on smoothly in the major procuring states across the country. Over 262 Lakh Metric Tonnes (LMT) of wheat has already been procured so far this year in Central Pool surpassing last year's total procurement of 262.02 LMT. Consumer Affairs, Food and Public Distribution said a total of 22.31 lakh farmers have been benefitted during Rabi Marketing Season with total MSP outflow to the tune of 59 thousand 715 crore rupees. Major contribution in the procurement came from five procuring states - Punjab, Haryana, Madhya Pradesh, Rajasthan and Uttar Pradesh. Rice procurement is also progressing smoothly. Over 728 LMT paddy equivalent to 489.15 LMT of rice has been so far procured directly from 98.26 Lakh farmers, with total MSP outflow of over one lakh 60 thousand crore rupees.

**<><>Suparna/1647 hrs**

**ANKIT SSP-II 24.05.2024**

**DD KISAN AI ANCHORS**

Doordarshan Kisan (DD KISAN) is going to become the first government TV channel of the country to launch two AI anchors - AI Krish and AI Bhoomi. Agriculture Ministry said DD Kisan is coming with a new look and a new style among the farmers of India on 26th May where the presentation of the channel is going to be in a new avtar. It said the AI

anchors can speak in fifty languages and read news 24 hours and 365 days without getting tired.

The viewers will be able to see these anchors in all the states of the country. These AI anchors will provide necessary information about agricultural research in the country and global level, trends in Krishi Mandis, changes in the weather and information about government schemes.

**<><>Suparna/1758 hrs**

**TRIPTI/SK FSP-I 24.05.2024**

**REV. IMD- WEATHER FORECAST**

The India **Meteorologicial** Department has forecast severe heatwave conditions over Punjab, Haryana, Rajasthan and Gujarat, Western Madhya Pradesh for next five days. Talking to Akashvani News, Senior Scientist at IMD RK Jenamani said, people in these regions will not get any respite from the intense heat as there are no signs of cyclonic circulation over these regions. He also said that the temperature will continue to hover between 44 degree Celcius to 48 degree celcius. In view of this, the agency has also issued Red and Orange alert for these areas.

**<><> DURGESH/1339**

**ANKIT SSP-1 24/05/2024**

**REV SAMAGAM ART FESTIVAL**

Union Culture Secretary Govind Mohan has emphasised that art and culture will be an important element in India's journey towards becoming a Viksit Bharat. Inaugurating the four day festival namely Samagam Art Fest at India Habitat Centre in New Delhi yesterday, Mr Mohan spoke about the role of art in society and the need for its patronage. He also touched upon the aspect of start-ups in the field of art and culture. The Samagam Art Fest 2024 features art exhibitions, film screenings, and workshops. The art exhibition features **46** emerging and established artists from across the country, showcasing a diverse range of artistic expressions and techniques.The festival will conclude on Monday.

**<><> Anand 1640 HRS**

**AJIT DOVAL**

National Security Advisor Ajit Doval has said, India is changing very fast and in the next 10 years, it will be the 10 trillion dollar economy. He said, it will be a major achievement for India and it will become the third largest economy in the world. He added, that India will also have the world's largest workforce. The NSA was addressing the function organised on the 21st Investiture Ceremony of Border Security Force, BSF and Rustamji Memorial Lecture at Vigyan Bhawan in New Delhi.

**ANKIT:: KAVITA SSP-II 24.05.2024**

**WUHAN ATTACKER**

Eight people were killed and another injured in a knife attack in Hubei Province, central China, authorities said on Friday. The attacker, a 53-year-old man surnamed Lu, fatally stabbed eight people and injured another on Thursday morning in Xiaowu Township in the city of Xiaogan. According to Xinhua news agency he suffers from mental illness. The injured person did not sustain life-threatening wounds. Police have detained the suspect, and an investigation is underway.

**<>MANAL/IANS/1551 HRS**